# జులై, 2016 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

- ఆయిల్ పామ్ మొక్కలను ప్రతి హెక్టారుకి 143 మొక్కలు లేదా ఎకరానికి 57 మొక్కలు చొప్పున 9 మీ. దూరంలో త్రికోణాకార పద్ధతిలో నాటుకోవాలి.

- నర్సరీ నుండి రవాణా చేసిన ఆయిల్ పామ్ మొక్కలను పొలములో వెంటనే నాటుకోవాలి. రోజుల తరబడి నాటకుండా నిల్వ చేయరాదు.

- వర్షపు నీరు ఎక్కువై, ముంపుకు గురైన ఆయిల్ పామ్ తోటల్లో అవసరాన్ని బట్టి 3 లేదా 4 వరుసల మధ్య వాలుకు అడ్డంగా ఒక అడుగు వెడల్పు, రెండు అడుగుల లోతు కాలువలు త్రవ్వి వర్షపు నీరు లేదా మురుగు నీరు బయటకి పోయే సదుపాయం కల్పించాలి.

- ఆయిల్ పామ్ ను మాగాణి మరియు ముంపుకు గురయ్యే నేలల్లో సాగు చేసినచో అవసరాన్ని బట్టి వరుసల మధ్య అక్కడక్కడ కాలువలు త్రవ్వి మురుగునీరు పోయే సదుపాయం కల్పించాలి.